ప్రజాశక్తి

గురువారం 28 డిసెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అంగన్వాడీలపై కర్కశత్వం

- విచక్షణారహితంగా అరెస్టులు
- బారికేడ్లు, రోప్‌లతో అడ్డగింత
- పోలీసులు, అంగన్వాడీల మధ్య పెనుగులాట
- టెంట్లు కూల్చివేత • విజయవాడలో ఉద్రిక్తత
- 257 మందికిపైగా అరెస్టు, వివిధ ప్రదేశాలకు తరలింపు
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ఎమ్మెల్యే ఇళ్లు, కార్యాలయాల ముట్టడి
- పెడనలో మంత్రి జోగికి వినతిపత్రం అందజేత
- బందరులో సమ్మె శిబిరానికి వచ్చిన ఎంఎల్‌ఎ పేర్ని

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో అంగన్వాడీల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఎమ్మెల్యేల ఇళ్లు, కార్యాలయాల ముట్టడికి పూనుకున్నారు. విజయవాడలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలపై పోలీసులు విరచుకుపడ్డారు. వారి పట్ల అత్యంత కర్కశంగా వ్యహరించారు. సమ్మెలో భాగంగా ఎంఎల్‌ఎలకు తమ సమస్యలను విన్నవించుకునేందుకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో విజయవాడ ధర్నా చౌక్ నుంచి బయలుదేరిన వారిని ఇనుప బారికేడ్లు, రోప్‌లను అడ్డుపెట్టి పోలీసులు అడ్డగించారు. అరెస్టుల పర్వంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య తీవ్ర స్థాయిలో పెనుగులాట చోటుచేసుకుంది. 257 మందికిపైగా అంగన్వాడీలను, నేతలను అరెస్ట్ చేసి వివిధ ప్రదేశాలకు తరలించారు. అంతటితో ఆగకుండా గత 16 రోజులుగా ధర్నాచౌక్‌లో అంగన్వాడీలు ఏర్పాటు చేసుకున్న భారీ టెంట్లను పీకివేశారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో అంగన్వాడీల సమ్మె శిబిరానికి అధికార పార్టీ ఎంఎల్‌ఎ, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వచ్చారు. డిమాండ్లపై చర్చించి సిఎం దృష్టికి తీసుకెళతానని చెప్పారు. పెడనలో బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లి మంత్రి జోగి రమేష్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఆయనకు వినతిపత్రం అందజేశారు. గన్నవరంలో ఎంఎల్‌ఎ వంశీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. మొవ్వ, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, చల్లపల్లి, తోట్లవల్లూరు తదితర ప్రాంతాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామల్లో ఎంఎల్‌ఎల కార్యాలయాలను, ఇళ్లను ముట్టడించారు. జగ్గయ్యపేట తహాశీల్దారు కార్యాలయం వద్ద నుండి ఎంఎల్‌ఎ ఉదయభాను ఇంటి ముట్టడికి వెళుతున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఎంఎల్‌ఎ ఇంట్లో లేరని తెలియడంతో ఇంటివద్దే బైఠాయించి ఆయన పిఎకు వినతిపత్రం అందజేశారు. మైలవరంలో ర్యాలీగా వెళ్లి ఎంఎల్‌ఎ కార్యాలయాన్ని ముట్టడించి ఎఎంసి చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.

... పూర్తి వివరాలు లోపలిపేజీల్లో

విజయవాడలో అంగన్‌వాడీలను అరెస్టు చేస్తున్న పోలీసులు

బందరులో అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పేర్ని

సమావేశంలో మాట్లాడుతున్న దుర్గగుడి చైర్మన్ రాంబాబు

3 నుంచి భవానీ దీక్షల విరమణ

- ఐదు లక్షల మంది వస్తారని అంచనా
- అందుబాటులో 20 లక్షల లడ్డూలు
- అన్ని ఏర్పాట్లు పూర్తి : దుర్గగుడి చైర్మన్, ఇఒ

ప్రజాశక్తి - వన్‌టౌన్

దుర్గగుడిలో జనవరి 3 నుండి 7వ తేదీ వరకూ జరిగే భవానీ దీక్షల విరమణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ కె.ఎస్.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వీధిలోని మీటింగ్ హాల్లో బుధవారం జరిగిన పాలకమండలి సమావేశంలో ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం చైర్మన్ రాంబాబు విలేకరులతో మాట్లాడుతూ ఐదు రోజుల పాటు జరిగే భవానీ దీక్షల విరమణకు ఐదు లక్షల మందికి పైగా యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఉచిత ప్రసాదంలో భాగంగా 20 గ్రాముల లడ్డు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. అన్నీ కౌంటర్లలో టికెట్లు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని, సీతమ్మ వారి పాదాలు, పున్నమి, భవానీ ఘాట్‌లలో కేశఖండనశాలలు, స్నానానికి 800 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం సుమారు 15 లక్షల లడ్డూలు అందుబాటులో (మిగతా 6లో)

నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

- ఎన్టీఆర్ జిల్లాలో 70 కేసులు నమోదు
- 19 దుకాణాల లైసెన్సులు రద్దు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువుల తయారీలతో పాటు విక్రయాలపై అధికారులు దృష్టి సారించారు. బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసినట్లు నకిలీ విత్తనాల కంపెనీలు కూడా విత్తనాల ప్యాకెట్లను ముద్రించి మార్కెట్‌కు సరఫరా చేసే అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. గత రబీ, ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 70 వరకు కేసులు నమోదు చేశారు. విస్సన్నపేట, తిరువూరు, జగ్గయ్యపేట, కంచికచర్ల, మైలవరం, నందిగామ, విజయవాడ రూరల్ తదితర మండలాల్లో ఎక్కువ కేసులు నమోదు అయినట్లు అధికారులు చెబుతున్నారు. వీటిల్లో నకిలీ విత్తనాల విక్రయాలు కేసులు 15, నకిలీ ఎరువుల కేసులు 41, నకిలీ పురుగు మందుల కేసులు 13 వరకు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడటంతో వీరిపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం కేసులు నమోదు చేశారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 450 ఎరువులు అమ్మే షాపులు, 500 పురుగు మందులు విక్రయించే షాపులు, 300 వరకు వివిధ రకాల పంటల విత్తనాలు అమ్మే షాపులు ఉన్నాయి. అక్రమాలకు పాల్పడుతున్నరనే సమచారంతో కొన్నింటిపైన నిఘా ఉంచారు. వీటిపైన విజిలిన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ (మిగతా 6లో)

నేటి నుండి పుస్తకాల పండుగ

- విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లు
- 250కి పైగా స్టాళ్లు ఏర్పాటు

... వార్త 6లో

రెండో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

వార్తలు లోపలి పేజీల్లో

విజయవాడ ధర్నాచౌక్‌లో కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశవర్రావు

ఎంఎల్ఎ కార్యాలయాల ముట్టడి

వినతిపత్రాలు అందజేత - అరెస్టులకు దిగిన పోలీసులు - 16వ రోజు ఉధృతంగా అంగన్వాడీల సమ్మె

మైలవరంలో అంగన్వాడీ ప్రజాశక్తి స్పెషల్ చదువుతున్న అంగన్వాడీలు

విజయవాడ : అరెస్టులకు దారితీసిన అంగన్‌వాడీల సమ్మె బుధవారానికి 16వ రోజుకు చేరింది. కనీస వేతనం 26 వేలివ్వాలని, గ్రాట్యూటీ మంజూరు చేయాలని తదితర డిమాండ్స్ పరిష్కారమయ్యేంత వరకు సమ్మెను విరమించేది లేదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు టి.గజలక్ష్మి అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు అంగన్‌వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతునిచ్చి మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిష్కరించకుండా నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. అంగన్‌వాడీ, ఆశాల, మునిసి పల్, సర్వశిక్షఅభియాన్, వార్డు వాలంటీర్లు, ఇలా లక్షలాది మంది ఉద్యోగ, కార్మికులు నేడ రోడ్డెక్కి ఆందోళనలు చేస్తూ, రాష్ట్ర అట్టడుకి పోతుంటే నీరో చక్రవర్తిలా సిఎంకు పట్టకపోవడం అత్యంత సోచనీయమన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, యూనియన్ నేతలు జయనీ రత్నకుమారి, యల్లారాణి, ఉమాదేవి పాల్గొన్నారు. **మైలవరం :** సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం కొనసాగింది. ఈ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి ర్యాలీగా స్థానిక ఎంఎల్ఎ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అందుబాటులో లేకపోవడంతో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 3 తారీకు లోపు సమస్యలను పరిష్కరించాలని లేకుంటే బెంగళూరు తరహాలో ఉద్యమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి.కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, కె.బాలకృష్ణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పుష్పకుమారి, శారద మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీం పట్నం, రెడ్డిగూడెం మండ లాల్లోని అంగన్వా డీలు, అంగన్వాడి హెల్పర్లు పాల్గొ న్నారు. **జగ్గయ్యపేట :** అంగన్వాడీల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె బుధవారం 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఇంటి ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద నుండి ఉదయభాను ఇంటి ముట్టడికి వెళుతున్న అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. ఆ సమయంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.రామును అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. అంగన్వాడీలు పోలీసులను అడ్డుకుని అరెస్టును వ్యతిరేకించారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు వినతిపత్రం ఇచ్చేందుకు ఆయన ఇంటిముందు అంగన్వాడీలు బైఠాయించారు.సామినేని పిఎ అక్కడికి రావడంతో ఆయన వినతిపత్రం అందజేశారు **నందిగామ :** నందిగామ అంగన్వాడీ ప్రాజెక్టు కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీ వర్కర్స్ నందిగామ ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి చేశారు. ముఖ్యమంత్రి జగన్, నందిగామ ఎంఎల్ఎకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరులోని ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. మంత్రి బొత్స సత్యనారాయణ యూనియన్ నాయకులతో రాత్రి చర్చలు జరిపి తమ ప్రధాన మైన డిమాండ్లను ముఖ్యమంత్రి దష్టికి ఇంతవరకు తీసుకెళ్ల లేదని చెప్పటం బాధాకరమని, తామంటే ఈ ప్రభుత్వానికి అంత చులకనా అని ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణనిధిని అంగన్వాడీలు ప్రశ్నించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టించినప్పుడు మీరెందుకు మాట్లాడలేదని ఎంఎల్ఎను నిలదీశారు. ఈ సమస్య పరిష్కారానికి కషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

జగ్గయ్యపేటలో

సింగ్‌నగర్‌లో అంగన్వాడీలు

అరెస్టుల పర్వం

విజయవాడ, సింగ్‌నగర్ : అంగన్‌వాడీలపై పోలీసులు విరుచుకుపడ్డారు. మహిళలని కూడా చూడకుండా విశక్షణారహితంగా వందలాది మంది అంగన్‌వాడీ వర్కర్లను బుధవారం అరెస్ట్ చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని షాదీఖానా, కండ్రికలోని లగడపాటి మునిసిపల్ కళ్యాణమండపంనకు తరలించారు. 257 మందికి పైగా అరెస్ట్ చేసి, వ్యానుల్లో, టూరిస్ట్ బస్సుల్లో తరలించారు. స్థానిక ఎమ్మెల్యేలకు విన్నవించుకోవాలని మధ్యాహ్నం 12 గంటల సమయంలో ధర్నాచౌక్ నుంచి బయలుదేరిన అంగ్‌వాడీ వర్కర్లను పోలీసులు మూకుమ్మడిగా వారిపై విరుచుకుపడ్డారు. ముందుకు వచ్చిన వారిని వచ్చినట్లు బలవంతంగా అరెస్టులు చేయడం, వ్యానుల్లో, మినీ బస్సుల్లో కుక్కేశారు. ఈ వ్యవహారం దాదాపు గంటకు పైగా సాగింది. దీనిపై నేతలు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు అందరూ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లిన తరువాత అందరూ బయటనే ఉండి, కేవలం నలుగురైదుగురు నాయకులు మాత్రమే ఎమ్మెల్యే వద్దకు వెళ్లి వినతిపత్రం ఇస్తామని, అలా కాకపోతే ధర్నా చౌక్‌కే ఎమ్మెల్యేను పోలీసులైనా రప్పించాలని అంగన్‌వాడీలు విజ్ఞప్తి చేసినా పోలీసులు వినలేదు. ఈ పెనుగులాటలో పలువురికి బయటకు కనపడని దెబ్బలు తగిలాయని అంగన్‌వాడీలు తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అనారోగ్యంగా ఉన్నానని తనను వదలాలని వరలక్ష్మీ అనే అంగన్‌వాడీ వర్కర్ ఎంత ప్రాధేయపడుతున్నా మహిళా పోలీసులు చుట్టుముట్టి బలవంతంగా అరెస్ట్ చేస్తుంటే ఆ వర్కర్ కన్నీటి పర్యంతమైంది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, యూనియన్ అధ్యక్షులు టి.గజలక్ష్మి, ట్రెజరర్ జయనీరత్నకుమారి, నాయకులు యల్లారాణి, ఉమాదేవి, సిఐటియుసెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు పట్ల కూడా ఎడిసిపి లక్ష్మీపతి అత్యంత దురుసుగా వ్యవహరిస్తూ బలవంతంగా నెట్టుకుంటూ వెళ్లి వ్యానులో ఎత్తిపడేయించారు. తాను ఐద్వా జిల్లా కార్యదర్శినని, అంగన్‌వాడీని కాదని, సమ్మెతో తనకు ఎటువంటి సంబంధం లేదని ఎంత వారించినా వినలేదు. ఐద్వా నాయకులు ఆషా, పశ్చిమ సిటీ సిఐటియు అధ్యక్షులు ఇవి నారాయణ, ఇతర అంగన్‌వాడీలను పెద్ద ఎత్తున అరెస్టులు చేసి, ఆయా సెంటర్లకు తరలించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ఇంకా ఉధృతం చేస్తామని అంగన్వాడీలు హెచ్చరించారు. ఈ అరెస్ట్ పర్వాన్ని ఎడిసిపి లక్ష్మీపతి, ఎసిపి డాక్టర్ రవికిరణ్, ఇంకా పలువురు ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు, భారీ సంఖ్యలో మహిళా పోలీసులు నిర్వహించారు. సాయంత్రం అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేశారు.

విజయవాడలో...

టెంట్ పడగొట్టి... మంచినీటి క్యాన్లను తరలించి...

విజయవాడ : అంగన్‌వాడీల సమ్మె పట్ల పోలీసులు అత్యంత కర్కశంగా వ్యహరించారు. పెద్ద ఎత్తున అంగన్‌వాడీలను అరెస్ట్ చేసిన పోలీసులు అంతటితో ఆగకుండా, అంగన్‌వాడీలు లేని సమయాన్ని చూసి, గత 16 రోజుల నుంచి ఉన్న భారీ టెంట్‌ను కూడా ఆఘమేఘాల మీద పడగొట్టారు. అంగన్‌వాడీలు తెచ్చుకున్న మంచినీటి క్యాన్లను పోలీసులు తరలించుకుపోయారు. మైక్, ఇతర సామానులను కూడా అక్కడ లేకుండా పోలీసు అధికారులు వారి సిబ్బందితో దగ్గరుండి తొలగించే పని చేశారు.

మైలవరంలో

నందిగామలో

తిరువూరులో

రెండో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వం స్తంభిస్తుంది : ఎవి నాగేశ్వరరావు


విజయవాడ ధర్నాచౌక్‌లో

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత విధానాల కారణంగా న్యాయమైన కోర్కెల సాధన కోసం ఆయా రంగాల్లో పని చేస్తున్న లక్షలాది మంది ఉద్యోగ, కార్మికులు రోడ్డెక్కారని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని లేనట్లయితే, నీ సంగతి చూడాల్సి వస్తోందని పలువురు నాయకులు హెచ్చరించారు. మునిసిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధన కోసం ధర్నా చౌక్‌లో జరుగుతన్న సమ్మె బుధవారం నాటికి రెండవ రోజుకు చేరింది. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని కార్మికులు చేసిన నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధన కోసం సిఐటియు సంపూర్ణ మద్దతు నిస్తుందని అన్నారు. పని భారంతో, చాలీచాలనీ వేతనాలతో దశాబ్దాల తరబడి పని చేస్తున్న మునిసిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్క రించాలని లేనట్లయితే, సంక్రాంతి వచ్చినా కానీ ఈ శిభిరంలోనే కార్మికులు జరుపు కుంటారని హెచ్చరించారు. సమాన పనికి సమాన వేతనం, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులు, అంగన్‌వాడీలు, విద్యారంగంలోని సర్వశిక్ష అభియాన్, పంచాయతీ కార్మికులు, వార్డు వాలంటీర్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కార్మికులు ఇలా లక్షలాది మంది ఉద్యోగ, కార్మికలు వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి రోడ్డెక్కారని, అయినా ఈ ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని పేర్కొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీలో 2వ రోజు మున్సిపల్ వర్కర్స్ వంటావార్పు చేసి భోజనాలు కార్యక్రమం చేపట్టారు. కొండపల్లి మున్సిపల్ కార్మికుల శిబిరం టిడిపి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి టిడిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి సిహెచ్ చిట్టిబాబు , టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ అభ్యర్థి కె.శ్రీలక్ష్మి, కౌన్సిలర్ మైలా సైదులు, ఎస్సీ సెల్ టిడిపి నాయకులు కె ప్రకాష్ తదితర నాయకుల మద్దతు పలికారు. **అజిత్‌సింగ్‌నగర్ :** విజయవాడ నగరపురపాలక సంఘం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వాంబే కాలనీలో గల తడి పొడి చెత్త. సేకరించి డంపింగ్ యార్డ్ దగ్గర తడి పొడి చెత్త సేకరించు డ్రైవర్‌తో కలిసి ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర్ అధ్యక్షులు కే దుర్గారావు సిఐటియు నాయకులు సిహెచ్ శ్రీను, ఎస్‌కె పేరు సాహెబ్ ఎం బుజ్జమ్మ సిఐటి సీనియర్ నాయకులు పి.సాంబిరెడ్డి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికులు చేస్తున్న దీక్షలో బుధవారం మోకాళ్ల పై నిలబడి నిరసన తెలిపారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు ఎన్టీఆర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. **నందిగామ :** మున్సిపల్ కార్మికుల సమ్మె పిలుపులో భాగంగా బుధవారం నందిగామ మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిలబడి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు.

ఇబ్రహీంపట్నంలో

తిరువూరులో

సింగ్‌నగర్‌లో

జగ్గయ్యపేటలో

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
గురువారం 28 డిసెంబర్ 2023

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులర్ చేయాలని,కనీస వేతనం 26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద కార్మికుల చేస్తున్న నిరవేదిక సమ్మె నిరసన కార్యక్రమం రెండో రోజు కొనసాగింది.ఈ సందర్భంగా సమ్మెకు సంఘీ భావం తెలిపిన వై.నరసింహారావు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేయాలని, నిత్యవసర సరుకులు ధరలు అనేక రెట్లు పెరుగుతున్న ఈ తరుణంలో, వారికి కనీస వేతనాలు అమలు చేయటం న్యాయమన్నారు, వాళ్ల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు కావని, కనీస వేతనం 26,000 చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ధనికొండ నాగమల్లేశ్వరరావు, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బూరా సుబ్రహ్మణ్యం, మున్సిపల్ అధ్యక్షులు సిహెచ్ బుల్లెమ్మ, ఉపాధ్యక్షులు తాడిచెట్టు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు జై శ్రీనివాస్, రెడ్డి నాగబాబు, కుమార్, తాడిచెట్టి పెద్దింట్లమ్మ, వై విజయ, బత్రాజ్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి సంఘీభావంగా, కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జై రావు సంఘీభావంగా ప్రసంగించారు. **పెనమలూరు :** వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ కార్మికులందరూ సమ్మె నిర్వహించారు. వారికి మద్దతుగా పెనమలూరు సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు అంగన్వాడి టీచర్లు తరఫున లక్ష్మీ ప్రసన్న మద్దతు పలికారు. తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్యదర్శి మధిర ఏడుకొండలు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కోశాధికారి. చొప్పర రత్నం, దేవిద్రాజు. దుర్గారావు. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరులో మునిసిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం రెండవరోజు కొనసాగింది. సమ్మెలోఉన్న కార్మికులకు మద్దతు తెలిపిన సీపీఎం జల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోసూరి శివనాగేంద్రం మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. సీ ఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బి రాజేశ్, ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఉయ్యూరు కమిటీ కార్యదర్శి వి చింతయ్య, అధ్యక్షుడు రామయ్య, ఉపాధ్యక్షుడు బాలకష్ణ కమిటీ సభ్యులు దుర్గారావు, సుజాత, దుర్గమ్మ, పాపారావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటిమిల్లి, కృత్తివెన్ను మండలాల ఉపాధ్యాయులు బంటుమిల్లి ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు మాజీటి శివ శ్రీనివాసరావు, కష్ణాజిల్లా రైతు సంఘ నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరావు, బంటుమిల్లి మండలం రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, యుటిఎఫ్ నాయకుల ప్రధాన కార్యదర్శి భాస్కర్, బంటుమిల్లి గౌరవ అధ్యక్షులు బి ఎస్ నాయక్, వెంకటరత్నం గంగాధర్ సురేష్ నాగరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** పురపాలక సంఘ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 2వ రోజుకు చేరుకున్నాయి. గుడివాడ మున్సిపల్ కార్యాలయం ముందు కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికుల రిలే దీక్షలకు కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రంగారావు, బివి శ్రీనివాసరావులు మద్దతు తెలియజేశారు. మునిసిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ధనాల సత్యనారాయణ, పురపాలక సంఘ పరిధిలోని కార్మికులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో మాట్లాడుతున్న వై.నరసింహారావు

వైఎస్సార్ తాడిగడపలో దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

గుడివాడలో...

ఉయ్యూరులో...

ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థినిలను మానసికంగా, శారీరకంగా హింశించ్చినా, అసభ్యంగా ప్రవర్తిస్తూ మాట్లాడినా వాటిని ర్యాగింగ్ చర్యల కింద పరిగణించబడతాయని గుడివాడ డిఎస్పి పి. శ్రీకాంత్ తెలిపారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల లో జాతీయ సేవ పద్యం వారి ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిర్మూలనపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థులకు క్లాసుల నుండి బహిష్కరించటమే కాక డిబార్ చేయడం, అడ్మిషన్ రద్దు చేయడం, స్కాలర్ షిప్ ని రద్దు చేయడం వంటి శిక్షలు వేసే అధికారం కళాశాలకు ఉంటుందని తెలిపారు. ర్యాగింగ్ సమస్య తీవ్ర మైనది అయితే జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు, ఎస్సై జి సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రతినిధి వి ఎల్ వినోద్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇవిఎంల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: ఎన్నికల సమర్ధవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఈవీఎంలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీనియర్ అసిస్టెంట్(రెవిన్యూ) వెంకట్రావు సూచించారు. బావులపాడు పంచాయితీ పరిధిలోగల పోలింగ్ కేంద్రాల్లో సీనియర్ అసిస్టెంట్ వెంకట్రావు, వీఆర్వో చైతన్య,శివయ్య పర్యవేక్షణలో రాజకీయపార్టీ ప్రతినిధులతో బుధవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) పనితీరు, సాంకేతికత వినియోగంపై రెఖిన్యూ సిబ్బంది గ్రామాల్లో విస్తత ప్రచారం కల్పించారు. ఎంపీపీ యరగొర్ల నగేష్, టీడీపీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్,జనసేన మండల అధ్యక్షుడు వడ్డి శివనాగేశ్వరరావు, గార్లపాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు పెరుగుతున్న మద్దతు

సమస్యలు వింటున్న ఎంఎల్ఎ పేర్ని నాని

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్స్ పరిష్కరించాలని ,గత ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె బుధవారానికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ కూడా తమ సమస్యల గురించి చెవిలో పువ్వు పెట్టుకుని విభిన్నంగా తమ నిరసన తెలియజేశారు. ఈ నేపథ్యంలో అంగన్ వాడి కార్యకర్తల చేస్తున్న సమ్మె శిబిరానికి వచ్చిన ఎంఎల్ఎ నానిని సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ శిబిరానికి వచ్చి తమ సమస్యలు కూడా వినాలని కోరడంతో అక్కడకు వెళ్లి న నాని వారితో పాటు శిబిరంలో కూర్చున్నారు. అనంతరం నానికి ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు.అలాగే జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ ఉద్యోగులకు భోజనం ఏర్పాటు చేసి తన సంఘీ భావం తెలిపారు.అలాగే మచిలీపట్నం అద్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్, పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్ మరియు కె. భూషణ్ , పి.సి.సి డెలిగేట్, నల్లబోలు కుమారి,పేరుశెట్టి నాగరాజు ,నల్లభోలు శామ్యూల్,ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కష్ణాజిల్లా తరపున అధ్యక్షులు పి. రాము తమ సంఘీభావన్ని మరియు మద్దతును తెలియజేస్తూ రూ 3,వేలు ఆర్థిక సహాయం సమగ్ర శిక్ష కష్ణాజిల్లా జే.ఏ.సి. సభ్యులకు అందజేశారు. విరితోపాటు టి.వి.ప్రసాద్ జనరల్ సెక్రెటరీ, జి. శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్, టి సాయిరాం నాయక్ వైస్ ప్రెసిడెంట్ , సి హెచ్ పవన్ నగర జాయింట్ సెక్రెటరీ , ఎం రవి ప్రసాద్, నగర జాయింట్ సెక్రటరీ పాల్గొన్నారు. వీరికి ఉద్యమ అభినందనలు, కతజ్ఞతలు జేఏసీ సభ్యులు, మండల బాధ్యులు షేక్ మహబూబ్ సుభాని గూడూరు, మాధవ రావు గుడ్లవల్లేరు ,మురళిలు సంఘీ భావం తెలిపిన ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు ,ఎస్.శివ నాగరాజు, సంఘ కోశాధికారి ఎం.ప్రశాంతి, నాగార్జునతో పాటు మచిలీపట్నం టౌన్ అధ్యక్షులు కే. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఓ. వి. నాగేంద్ర రావు అవనిగడ్డ మండల అధ్యక్షులు దేవేందర్రావు, ప్రధాన కార్యదర్శి శివరామకష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచంద్రరావు, పెదపారుపూడి మండల అధ్యక్షుడు కే. శేషగిరి కోశాధికారి వై. సుధాకర్ అడ్వకేట్ కన్వీనర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం పోలీస్ స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి.. గన్నవరం : గన్నవరం పోలీస్ స్టేషన్ ను బుధవారం గన్నవరం డిఎస్పి ఆర్ జి జయ సూర్య తనిఖీ నిర్వహించారు. స్టేషన్ రికార్డులను క్షుణంగా పరిశీలించారు. స్టేషన్ వాతావరణం సిబ్బంది పనితీరు పట్ల సంతప్తి వ్యక్తం చేశారు.గన్నవరం సిఐ పి కనకారావు, ఎస్సైలు ఎం శ్రీనివాస్, నాగరాజు,నవీన్,ను, సిబ్బందిని అభినందించారు.

కుక్కలను నియంత్రించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలను ఇబ్బంది పెడుతున్న కుక్కలను పట్టించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పంచాయతీ అధికారులకు సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పంచాయతీలో 30 వేల నుండి 35 వేల జనాభా ఉన్నారని తెలిపారు. గత ఆరు నెలలుగా వీధుల్లో కుక్కల సంఖ్య పెరిగిపోయిందని చెప్పారు. ప్రతి వీధిలో 100 కుక్కలు తిరుగుతున్నాయని రోడ్డుపై వెండి జనాలపై దాడులు చేస్తున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అదుపు చేయడానికి పంచాయతీ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. కనీసం వీధి కుక్కలను పట్టించి అడవుల్లో వదిలి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, పంచాయతీ వార్డు మెంబర్ గుండె మెడ ఉదయభాస్కరరావు, లాయర్ తాతారావు పాల్గొన్నారు.

22న తుది ఓటర్ల జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను వచ్చే జనవరి 22వ తేదీన ప్రకటించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వెల్లడించారు.బుధవారం జిల్లా ఎన్నికల అధికారి నగరంలోని కలెక్టరేట్ ఛాంబర్ లో డిఆర్వో పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణి లతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఇదివరకు జారీచేసిన షెడ్యూలు ప్రకారం వచ్చే జనవరి 5వ తేదీన తుది జాబితా ప్రకటనకు బదులుగా జనవరి 22వ తేదీకి మార్పు చేస్తూ సవరణ షెడ్యూలు విడుదల చేసిందని వివరించారు. అంతేకాకుండా ఈనెల 26 తో ముగియనున్న పెండింగ్ ఓటరు దరఖాస్తుల పరిష్కార గడువును వచ్చే జనవరి 12వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ఓటర్లంతా ఓటు హక్కు పూర్తిగా వినియోగించుకునేందుకు, స్నేహపూర్వక వాతావరణం లో ఓటర్లకు అవగాహన కలిగించేందుకు రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి ప్రతినిధి ఎస్ యశ్వంత్, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, కాంగ్రెస్ నాయకులు కె. చంద్రశేఖర్, బిఎస్పి ప్రతినిధి పి ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి సురేష్ ,డిటి శ్యామ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం బుధవారం నాడు కన్నుల పండువగా జరిగింది.ఈ కల్యాణాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీ కష్ణారెడ్డి, సుధా రెడ్డి దంపతులు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణ తో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు. ఈ కల్యాణంలో కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, పి నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు, పెద్ద సంఖ్యలో డోకిపర్రు గ్రామా ప్రజలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. దేవస్థాన బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు అన్న ప్రసాదం అందచేశారు. శ్రీ వారి చక్రస్నానం, కళ్యాణం లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీ కష్ణారెడ్డి, సుధా రెడ్డి, పీ వీ సుబ్బారెడ్డి, సుమలత, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పీ. నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు, వారి కుటుంబసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న కొడాలి నాని

నానికి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఓ రామారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు (నాని) బుధవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయా నికి విచేశారు. ఆలయ కార్యనిర్వాహనాధికారి కెఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం. శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి విసన్నపేట : ఇవిఎంలపై మండలంలోని కలగర, కలగర తండా, తెల్లదేవరపల్లి తండాలో ఇవిఎంలపై ఓటు ఎలా వేయాలి అనే అవగాహన కార్యక్రమం ఎఎస్ఒ దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ సుదీర్ వెల్ఫేర్ అసిస్టెంట్ రాకేష్ అసిస్టెంట్ ఇంజినీర్ కృష్ణ ఎఇ దేవ సహాయం తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

గుంటుపల్లిలో వ్యక్తి హత్య

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో ఒక వ్యక్తిని హత్య చేసి కాల్వలో పడేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మతి చెందిన వ్యక్తి బీహార్‌కు చెందిన రాంసింగ్ (22)గా గుర్తించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎసిపి హనుమంతరావు బీహార్ రాష్ట్రం నుండి గ్రానైట్ వర్క్ చేసేందుకు వచ్చినట్లుగా తెలిపారు. ఇతనితో పాటు వచ్చిన మరొక వ్యక్తి తమ గ్రామానికి వెళ్ళినట్లుగా తెలుస్తుంది. అయితే ఒరిస్సా నుంచి వచ్చిన ఇంకొంత మందితో ఏదో గొడవ జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. మతుని శరీరంపై బలమైన దెబ్బలు కనపడుతుండటంతో హత్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బియ్యం అందజేత

జగ్గయ్యపేట: పట్టణంలోని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్ కు కొత్తమాసు అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్తమాసు రామారావు, ప్రమీల లు అన్నా క్యాంటీన్ కు 40 బియ్యం బస్తాలను అన్న క్యాంటీన్ భోజన కార్యక్రమానికి వితరణగాను తాతయ్య చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేళి నాగేశ్వరరావు, చిలుకూరి వెంకటేశ్వర్లు, అన్నెపాక దుర్గా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తలకు సన్మానం

ధర్మకర్తలను సన్మానిస్తున్న నగరాల సంఘ నాయకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఈ నెల 26వ తేదీన వన్‌టౌన్‌లోని శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున దేవాల యం (పాత శివాల యం)కు ధర్మ కర్తలుగా నియ మితు లైన నగర కులస్తులైన నాగోతి విజయనిర్మల, నాగోతి గురు, రాంపల్లి వాసు, కొత్తగొళ్ళల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ధర్మకర్తగా నియమితులైన వాండ్రాసి మధునిశ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు డాక్టర్ ఎన్విరావ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్.వి.రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కార్పొరేటర్, సంఘ కోశాధికారి మరిపిళ్ళ రాజేష్, సంఘ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిళ్లా రవి, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ శీరం వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి బాయన శేఖర్‌బాబు, శీరం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.

భార్యను హత్య చేసిన భర్త

ప్రజాశక్తి - వీరులపాడు : భర్తే యముడై భార్యను హత్య చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... మండలానికి చెందిన బంకా సుందర్‌రావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా భార్య మేరీతో గొడవలు జరుగుతున్నాయి. మేరీ పుట్టింటి వారు రూ.20 వేలు మేరీకి ఇవ్వడంతో రూ.27 వేలు తనకు ఇవ్వాలని సుందర్‌రావు రోజూ గొడవ పడుతుండేవాడు. ఈ గొడవల నేపథ్యంలో మంగళవారం రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన సుందర్‌రావు మేరీ గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం శివాపురం గ్రామానికి వెళ్లినట్లు సమాచారం. పోలీసులు మేరీ మృతదేహాన్ని నందిగామ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రెయిన్ నిర్మించాలని ధర్నా

రోడ్డుపైకి చేరిన మురుగును చూపుతున్న బ్రహ్మయ్య, స్థానికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 43వ డివిజన్‌లోని ఊర్మిళా నగర్ రెడ్డి కాలనీ వద్ద, మసీద్ రోడ్లపై డ్రెన్లు పొంగి మురుగునీరు రోడ్డుపైకి చేరి అపరిశుభ్రతకు నిలయంగా మారిపోయిందని, దీంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారని 43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దూది బ్రహ్మయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా ఊర్మిళానగర్ ప్రధాన రహదారిలో మెయిన్ డ్రెయిన్‌ను నిర్మించటం కోసం అడ్డరోడ్డులలో ఉన్న డ్రెన్లను పారుదల లేకుండా అడ్డు కట్ట వేయటంతో ఆ ప్రాంత వాసులు నానా ఇక్కట్లకు గురవుతూ దోమల వ్యాప్తితో రోగాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలే చిన్న రోడ్లు, చిన్నపాటి డ్రెన్లలో నీరు పారుదల లేక నిండిపోయి ఆ మురుగునీరు బయటకు పారుతుండటంతో బుధవారం తెలుగుదేశం పార్టీతో కలిసి స్థానికులు, మహిళలు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా దూది బ్రహ్మయ్య యాదవ్ మాట్లాడుతూ రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో చాలాకాలంగా డ్రెన్లు పూడిక తీయకపోవటంతో చెత్తా చెదారంతో పాటు మట్టి చేరిపోయిందని, దీంతో మురుగునీరు బయటకు రావటంతో దుర్గంధమయంగా మారిపోయిందన్నారు. ఈ ప్రాంతంలో గత పది రోజులుగా సైడ్ కాలువలను స్థానిక శానిటరీ ఇన్స్‌పెక్టర్, మేస్త్రీలు పట్టించుకున్న పాపాన పోలేదని మహిళలు చెబుతున్నారన్నారు. రెడ్డి కాలనీలోని మసీదు రోడ్లో కాలువలను పూర్తిస్థాయిలో నిర్మించి మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు, కార్పొరేటర్ కోటిరెడ్డిని దూది బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పూజల శ్రీనివాస్, సంభాని ఝాన్సీ, స్థానికులు ఏడుకొండలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టాన్ని రద్దుచేయాలని కోరుతూ తిరువూరు బార్ అసోసియే షన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం కోర్టు విధులకు హాజరు కాకుండా నిరసన తెలిపారు. పౌరు లందరికీ నష్టం జరిగే ఈచట్టాన్ని రద్దుచేయాలని నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జీవన్ బాబు, సీనియర్ న్యాయవాదు లు తాళ్లూరి రామారావు, భూక్యా రామారావు న్యాయవాదులు పాల్గొన్నారు.

గ్రామగ్రామానికి జనసేన జెండా

ప్రజాశక్తి ఏ.కొండూరు : తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలంలో గ్రామ గ్రామానికి జనసేన జెండా కార్యక్రమం నిర్వహించారు. రేపూడి తండాలో మండల పార్టీ అధ్యక్షుడు లాకవతు విజయ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్నది ప్రజా ప్రభుత్వమని, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు ముందున్నాయని ఆయన అన్నారు.

చంద్రాలలో 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని చంద్రాల గ్రామంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను చంద్రాల గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు విభాగం అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతోక్రీడలను నిర్వహిస్తుం దన్నారు.

విఆర్‌ఎల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గ్రామ రెవెన్యూ సహాయకులు విఆర్‌ఎ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని నందిగామ తహశీల్దారు నరసింహారావుకు విఆర్‌ఎలు వినతిపత్రం అందజేశారు. నందిగామ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపచేయాలని నామినేలుగా పనిచేసే వారికి రెగ్యులర్గా వీఆర్‌ఏలుగా నియమించాలని కోరారు. ఖాళీగా ఉన్న విఆర్ఓ వాచ్మెన్ అటెండర్ కంప్యూటర్ ఆపరేటర్ జీప్ డ్రైవర్ల పోస్టులు 30 శాతం ఉన్న పర్సెంటేజ్‌తో 70శాతం పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన 500 డీఏను 2018 నుండి జూన్ నుండి వేతనంతో కూడిన డిఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించాలని వీఆర్‌ఏలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కుక్కల శీను, గోపి, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : క్రిస్మస్ పండుగ నేపథ్యంలో అంబాపురంలో బెంజ్‌మెన్‌కు చెందిన వర్గం 'రౌడీ రాజ్యం' అనే నాటక ప్రదర్శనకు పూనుకుంది. అయితే ఆ నాటికకు పోలీసులు నుంచి అనుమతిచ్చేందుకు నిరాకరించారు. దీంతో ఈ నాటిక ప్రదర్శనను విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామ సర్పంచ్ సీతయ్య పోలీసులతో అడ్డుకుంటున్నారనే అనుమానంతో ఈనెల 25వ తేదీ ఆ గ్రామ మాజీ సర్పంచ్ తమ్ముడు బెంజ్‌మెన్ సీతయ్యపై దుడ్డుకర్రతో దాడిచేశాడు. దీనిపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే కేసు నమోదైనప్పటికీ అంబాపురం గ్రామ సర్పంచ్ సీతయ్యపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని వడ్డెర సంఘం నాయకులు బుధవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్ ముందు నిరసనకు దిగారు. తీవ్రగాయాలైన సర్పంచ్ రెండు రోజుల పాటు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందారు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘం నాయకులు, గ్రామస్తులు పోలీస్‌స్టేషన్ ముందు చుట్టుముట్టారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రమణ, వడ్డేర సాధికార సమితి కన్వీనర్ వెంకట, ఓర్సు ప్రేమ్ రాజులు మాట్లాడుతూ విజయవాడ రూరల్ అంబాపురం గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్యపై గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు బెంజిమెన్ దాడి చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర వడ్డీర సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టామన్నారు. బెంజిమెన్‌ను అరెస్టు చేయకుంటే ఉద్యమం చేస్తామన్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంత రావు మూడు రోజుల్లో చట్టపర చర్యలు తీసుకుంటామన్నారు.

బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ధర్నాలు

నందిగామలో యుటిఎఫ్ ఆందోళన

ప్రజాశక్తి - నందిగామ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు బుధవారం నందిగామ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు ధర్నా చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు, ఉద్యోగులకు బకాయి పడ్డ పిఆర్‌సి బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏరియర్లు 6242 కోట్లు, డి ఏ అరియర్లు 6020 కోట్లు, పీఎఫ్ బకాయిలు వెయ్యి కోట్లు, ఏపీజిఎల్‌ఐలు 320 కోట్లు , సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ 4500 కోట్లు, సిపిఎస్ ఉద్యోగుల ప్రభుత్వ సిపిఎస్ బకాయిలు 2500 కోట్లు, ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నందిగామ ఆర్డీవో పి. సాయిబాబుకు వినతిపత్రం అందజేశారు. తొలుత ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలవాల సుందరయ్య ధర్నా శిబిరం ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి బుద్దుకోలు రమణయ్య ,పెన్షనర్స్ నందిగామ సబ్ ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షులు గుప్తా , ప్రసాద్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని బి.సి హెచ్.వి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. విసన్నపేట మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సాయంత్రం ఐదు గంటల నుండి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం పాత బకాయిలు వెంటనే చెల్లించాలని ఫ్లకాట్స్‌తో ధర్నా నిర్వహించి డిమాండ్ నోటీస్‌ను తహశీల్దార్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, విస్సన్నపేట యుటిఎఫ్ శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటరామయ్య, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** పిఆర్‌సి పెండింగ్‌తో పాటు డీఏ బకాయిలు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూటియఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శంకరబాబుకు అందజేశారు .ఈ కార్యక్రమంలో కంచికచర్ల, వీరులపాడు మండలశాఖ ఉపాధ్యాయులు, యూటియఫ్ జిల్లా కార్యదర్శి డి.హరిప్రసాద్,జిల్లా ఆడిట్ సభ్యులు పులి శ్రీనివాసరరావు, జిల్లాకౌన్సిలర్లు, ట్రెజరర్ ఎ.సురేష్ విజయకుమార్, గాలీబ్ షా,యం.నిర్మల పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పిఎఫ్, ఏపీజిఎల్ఐ, పిఆర్సి మరియు డిఏ ఎరియర్లు, సరెండర్ లీవులు, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు తదితర ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా ప్రతి నెల ఒకటవ తారీఖునే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని కోరుచూ బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట తహసిల్దార్ కార్యాలయం ముందు తాలూకా స్థాయి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జె.సుధానంద్, షేక్ హుస్సేన్ సాహెబ్, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వర రావు, వత్సవాయి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు అజ్మీర్ శ్రీనివాస రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఫ్రైమర్ సాహెబ్, జయ సుధ పాల్గొన్నారు.

కంచికచర్లలో

విస్సన్నపేటలో

జగ్గయ్యపేటలో...

అంగన్‌వాడీల నిరసనల హోరు

- గుడివాడలో సిఐటియు నాయకుల అరెస్ట్, విడుదల
- పెడనలో మంత్రి జోగికి వినతిపత్రం అందజేత
- సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని బందరులో ఎమ్మెల్యే పేర్ని హామీ

పెడనలో మంత్రి రమేష్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : న్యాయమైన డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరింది. రోజు రోజుకు ఉధ్రుతమవుతున్న అంగన్‌వాడీల ఆందోళనలు అధికార పార్టీ నేతలకు కలవరం పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలోనే బందరు కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె శిబిరానికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) బుధవారం రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమ్మె శిబిరంలో అంగన్‌వాడీల మధ్య కూర్చున్నారు. వారి డిమాండ్లపై చర్చించారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని చెప్పారు. యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవితోపాటు యూనియన్ మచిలీపట్నం సెక్టార్ నాయ కులు సిహెచ్ నాంచారమ్మ, గిరిజకుమారి, లక్ష్మి, సర్ణలత, సుజాత, సౌజన్య తదితరులు పేర్నికి తమ సమస్యలు వివరించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవేంకటేశ్వర రావు(నాని)కి వినతిపత్రం ఇవ్వడానికి వెళుతూ ఉండంగా సిఐటియు నాయకులు ఆర్ సి పి రెడ్డి, బివి శ్రీనివాసరావు, రేపాని కొండ, ఐద్వా నాయకులు పి రజినిలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు చేసిన సిఐటియు నాయకులను గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం అంగన్వాడి వర్కర్లు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. సిఐటియు నాయకులను విడుదల చేయాలని నినాదాలు చేశారు. పోలీసులు నచ్చచెప్పినా అంగన్వాడి వర్కర్స్ 3 గంటల పాటు నిరసన కార్యక్రమం కొనసాగించారు. అనంతరం పోలీసులు సిఐటియు నాయకులను విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే కొడాలి నాని క్యాంపు కార్యాలయంలో దుక్కిపాటి శశి భూషణ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో అంగన్‌వాడీలు నిరసనలు కొనసాగించారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్ మద్దతు ప్రకటించి మాట్లాడారు. అనంతరం పెనమలూరు శాసనసభ్యులు కే పార్థసారథికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ ఈ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, సిఐటియు కష్ణా జిల్లా కమిటీ సభ్యులు నరేష్, యు త్రిమూర్తులు, ఏపీ కౌలు రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అంగన్వాడీల సమస్య లను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కార్యాలయంలో బుధవారం అంగన్వాడీలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు రమాదేవి, సాంబ, సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, బేతా శ్రీను, రామరాజు, అజ్మీర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగీ రమేష్ కార్యాలయానికి పెడన నియోజకవర్గంలోని పెడన పట్టణ, రూరల్ మండలం, బంటుమిల్లి, కత్తివెన్ను,గూడూరు మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి నిరసన తెలపారు. అయితే అప్పటికే కార్యాలయంలో ఉన్న రమేష్ బయటకు వచ్చి కార్యకర్తలతో మాట్లాడారు. సమస్యలను సీఎం జగన్ కు వివరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా కార్యదర్శి గోరు రాజు, బంటుమిల్లి పెడన సిఐటియు మండల కార్యదర్శి మండల కార్యదర్శిలు మాజేటి శివ శ్రీనివాసరావు, పంచల నరసింహారావులు, అంగన్వాడి యూనియన్ నాయకులు విఠలేశ్వరి, గ్రేస్, గోపిలక్ష్మి, కమల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు పెడన బస్టాండ్ దగ్గర నుంచి ప్రదర్శనగా రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్ర అందించారు. సిఐటియు నాయకుడు మాజేటి శివ శ్రీనివాసరావు,పెడన మండల సిఐటియు కార్యదర్శి పంచల నరసింహారావు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గోగ్రాజు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** అంగన్‌వాడీలు మొవ్వ గ్రామ వీధులలో నిర సన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును ఎండగడుతూ పెద్దపెట్టున నినాదాలు చేసి హొరెత్తించారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో నిరాహార దీక్ష కొనసాగించారు. సిఐటియు జిల్లా నాయకులు కరీముల్లా అంగన్వాడీల ఆందోళనకు సంఘీభావం తెలిపారు.ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శి విజయలక్ష్మి, రాజారత్నం, కోశాధికారి గంగా భవాని తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు సిపిఎం నాయకులు బండి ఆదిశేషు ధో నే సహదేవుడు క్ర వెంకటేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, ఏ నాగమణి, కే పాములమ్మ, గాదే సుశీల, కే విజయ రాణి, ఎం సుధారాణి, రాణి తదితరుల తోపాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు

గుడివాడలో పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

గుడివాడలో పోలీసులతో మాట్లాడుతున్న అంగన్‌వాడీలు

గుడివాడలో నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

అవనిగడ్డలో...

బంటుమిల్లిలో...

గన్నవరంలో...

కంకిపాడులో...

మొవ్వలో...

పదో రోజుకు న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యాక్ట్ 27 జీవో నెంబర్ 512ను అమలులోకి తీసుకువచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి వీరాబత్తిన సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం 27 జీవో నెంబర్ 512 వల్ల ప్రజల స్థిరాస్తులపై కోర్టులో కాకుండా ప్రభుత్వం తీసుకువచ్చే ట్రిబ్యునల్‌తో పరిష్కరించాలని చూస్తున్నారన్నారు. ఈ దీక్షలలో సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కాకరాల సుభాష్ చంద్రబోస్ (సురేష్), గుడివాడ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుల్ల సుబ్రహ్మణ్యేశ్వర రావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారావు, రైతు సంఘం నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి, న్యాయవాదులు పటాన్ బాజీ షరీఫ్ ఖాన్, మండవ రాజేష్, కోరు ఆనంద్, అజయ్, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** భూకబ్జాదారులకు రాచబాటలు వేసే నల్ల చట్టలను రద్దు చెయ్యాలంటూ బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయవాదులు విదులు బహిష్కరించి కోర్టు బయట రిలే నిరహార దీక్షలు చేపట్టరు. ఈ సందర్బంగ బంటుమిల్లి కోర్టు న్యాయ వాదుల సంఘం అద్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాంబాబు) మాట్లాడారు. దీక్ష శిబిరంలో న్యాయవాదులు కూనపురెడ్డి వీర రాంబాబు ,పళ్లెం వెంకటేశ్వరరావు ,అంగర రంగనాధ్ ,తమ్మన సురేష్ ,సుధాబత్తుల సురేష్ ,పులి పవన్ కుమార్ ,కొల్లా చంద్ర శేఖర్ లు కుర్చున్నారు . పెడన నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కాగిత కష్ణప్రసాద్ ,ప్రజాసంఘాల నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు ,లంకదాసుల అజయ్ గోష్ ,ముత్యాల నాగేశ్వరరావు ,బొడ్డు నాగరాజు తదితరులు న్యాయవాదులకు మద్దతు తెలిపారు.

గుడివాడలో దీక్షల్లో పాల్గొన్న న్యాయవాదులు

బంటుమిల్లిలో దీక్షల్లో పాల్గొన్న న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడుతున్న వక్తలు

డిగ్రీ పరీక్షా కేంద్రాల్లో ఉపకులపతి ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : డిగ్రీ పరీక్షా కేంద్రాలను కష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిగ్రీ మొదటి, మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమైన తొలి రోజే జిల్లా కేంద్రం మచిలీపట్నం లో పలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆంధ్రా జాతీయ కళాశాల, ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల, నోబుల్ కళాశాల, పద్మావతి మహిళా కళాశాల లలో పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో వసతుల గురించి అయా కాలేజ్ ల ప్రిన్సిపాల్, పరీక్షల పరిశీలకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 50 పరీక్షా కేంద్రాల లో 25 వేల మంది విద్యార్థులు మొదటి, మూడవ సెమిస్టర్ పరీక్షలు రాస్తున్నారు. ఈ తనిఖీల్లో కష్ణా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఇళ్లకు నష్టపరిహారం పంపిణీ

ప్రజాశక్తి గూడూరు : మిచుంగ్ తుఫాన్ కారణంగా గూడూరు మండలములో నీట మునిగి దెబ్బతిన్న 11 ఇళ్లకు నష్ట పరిహారంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు చేతుల మీదుగా ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున పదకొండు మందికి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం పెదబాబు, తహశీల్దారు విజయ్ ప్రసాద్ ,వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, ఎంపీటీసీ జక్కా ధర్మా రాయుడు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : కష్టపడి జీవించే కార్మికుల పొట్ట కొట్ట వద్ద యూనియన్ గౌరవాధ్యక్షులు అంగడాల సతీష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉచితాల పేరుతో కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వయస్సు 50 దాటిన వారికి మాత్రమే మినహాయింపులతో కూడిన ఉచిత ప్రయాణాన్ని అనుమతించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటూ హామీ ఇచ్చారని, నేడు అధికార వైసిపి ప్రభుత్వం కూడా జనవరి నుండి ఆర్టిసి ప్రయాణాన్ని మహిళలకు ఉచితం చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయంతో అక్కడ ఆటో డ్రైవర్లు పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలస్వామి, సుబ్బారావు, ఎర్రబాబు, అచ్చయ్య, జార్జి పాల్గొన్నారు.

సరైన ప్రణాళికతో పోటీ పరీక్షల్లో విజయం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పటిష్ట ప్రణాళిక ద్వారా పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని, ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్‌లో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏపీపీఎస్సీ గ్రూప్-2కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. విజయవాడ, కానూరు, అశోక్‌నగర్ బీసీ స్టడీసర్కిల్‌లో బుధవారం ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఉచిత శిక్షణ తరగతులను కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ పోటీ పరీక్షల శిక్షణలో నిపుణులైన అధ్యాపకులతో బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ కోసం 77 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్టడీసర్కిల్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ తరగతులను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. నాణ్యమైన గైడెన్స్, మెటీరియల్‌తో పాటు పాత ప్రశ్నపత్రాల నిశిత పరిశీలన కూడా ముఖ్యమన్నారు. పాత ప్రశ్నపత్రాల ఆధారంగా ప్రశ్నల కాఠిన్యత స్థాయి, సిలబస్‌లోని ముఖ్యమైన అంశాలు తదితర అంశాలపై స్పష్టత వస్తుందని.. దాని ఆధారంగా ప్రిపరేషన్ ప్రణాళిక రూపొందించుకొని ప్రిపరేషన్ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం.రుక్మాంగదయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభ కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో పాల్గొన్న కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల ప్రతినిధులు.

నేటి నుండి పుస్తకాల పండుగ

- విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లు
- 250కి పైగా స్టాళ్ల ఏర్పాటు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 7వ తేదీ వరకు 34వ విజయవాడ పుస్తక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి తెలిపారు. రింగురోడ్డు వద్ద గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ పుస్తక మహోత్సవంలోని ప్రధాన వేదికకకు కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికగా నామకరణం చేసినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా సుమారు 200కుపైగా ప్రచురణ సంస్థలు నుండి నిర్వాహకులు రానున్నారని ప్రదర్శనలో సుమారు 250కిపైగా స్టాల్స్‌ను ఏర్పాటుచేసినట్లు తెలపిఆరు. 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుస్తక మహోత్సవానికి కేంద్ర సాహిత్య అకాడమి చైర్మన్ మాధవ్ కౌషిక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తారని ముఖ్య అతిధిగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్సా సత్యనారాయణ, పాల్గొంటారని ప్రారంభ సభకు ఆంధ్రజ్యోతి డిల్లీ బ్యూరో అసోసియేట్ ఎడిరట్ ఎ.కృష్ణారావు పాల్గొంటారని తెలిపారు. ప్రదాన వేదికపై ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు, సదస్సులు జరుగుతాయని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రతిభా వేదికపై వివిధ పోటీలను, కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

1న పుస్తక ప్రియుల పాదయాత్ర

ఒకటో తేదీన పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ కళాశాల వద్ద పుస్తక ప్రియుల పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. పాదయాత్రను జాస్తి చలమేశ్వర్ ప్రారంభిస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు విఠపు బాల సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈసారి అన్ని ప్రచురణ సంస్థలతో పాటు వివిధ ప్రభుత్వ సంస్థలు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపిఓ ఎస్ఎస్ (స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్) సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టీ సంస్థలు పాల్గొంటున్నాయని తెలియచేశారు. జనవరి 7వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమెస్కో విజయకుమార్‌తో పాటు, సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావు, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శిలు మనోహర్‌నాయుడు, కె.లక్ష్మయ్య, నగర ప్రముఖులు గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బుక్ ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి.బాబ్జి

అంగన్‌వాడీల అరెస్టులు దుర్మార్గం

సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

విజయవాడ: విజయవాడలో వందలాది మంది అంగన్‌వాడీలను దౌర్జన్యంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ బుధవారం ఓ ప్రకటనలో ఖండించారు. పోలీసుల తీరు గర్హనీయమని పేర్కొన్నారు. ధర్నా చేస్తున్న శిబిరాన్ని కూడా పీకివేయటం దుర్మార్గమైన చర్య అని, దీన్ని అందరూ ఖండించాలని కోరారు. అంగన్‌వాడీ కార్మికులు సహనంగా ఉన్నారని, పోలీసులు కావాలనే రెచ్చగొట్టే చర్యలు చేసి అరెస్టులకు పాల్పడ్డారని, దీని వెనుక ప్రభుత్వ కుట్ర ఉందని విమర్శించారు. అరెస్టుల ద్వారా అంగన్‌వాడీ కార్మికులను భయపెట్టాలనుకోవడం అవివేకమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించి, సమ్మెను విరమింపజేసేందుకు పూనుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధతం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల మంగళాపురం పిఎసిఎస్ లో సభ్యత్వం కలిగి ఇటీవల మరణించిన డొక్కు వెంకటేశ్వరరావు మట్టి ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు భార్య కోటేశ్వరమ్మకు బుధవారం అందజేశారు. పిఎసిఎస్ తరపున చైర్ పర్సన్ నాగిరెడ్డి గ్రామ సర్పంచ్ డొక్కు నాగేశ్వరావు, ఇంచార్జ్ సీఈవో కుందుర్తి కమలాకర రావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, గరిమెళ్ళ శ్రీకాంత్ తండ్రి : విష్ణువర్ధన్‌రావు, వయస్సు 44 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం : ఇంటి నెంబర్ 1-20, కవులూరు గ్రామం, జి.కొండూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా గారి సూచన మేరకు నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని ముక్కామల గిరిధర్ తండ్రి మోహన్‌రావు వయస్సు 57 సం॥లు, నివాసం : ఇంటి నెంబర్ : 9-364/9, మౌర్య ప్లాజా, విశాలాక్షి నగర్, కైలాసగిరి రోడ్డు, విశాఖపట్నం, విశాఖపట్నం శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, స్కానింగ్ నిమిత్తం గుర్తింపు నెం. 621, దస్తావేజు నెంబర్ 1710/2021రుగా రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు రీత్యా ఏ షెడ్యూలు దాఖలా మొత్తము స్థలము చ॥గ॥ 741-23లలో అనిర్ధిష్టపు జాయింటు హక్కునకు రాగల చ॥గ॥ 43లు స్థలమున్నూ, సదరు ఏ షెడ్యూలు దాఖలా మొత్తము స్థలములో నిర్మించబడిన బి షెడ్యూలు దాఖలా శ్రీ చరిత నిలయం అను పేరుగల అపార్ట్‌మెంటు నందలి సి బ్లాకు, ఫోర్త్ ఫ్లోర్‌లో ఫ్లాటు నెంబర్ 501సి స్థిరాస్థిని అగ్రిమెంటు చేసుకొని కొంత పైకం అడ్వాన్సుగా చెల్లించినారు. ఇట్టి క్రయంపై ఎవరికైనా అభ్యంతరములు వున్నచో ఈ దిగువ అడ్రస్సుకు 7 రోజులలో సరైన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. ఎటువంటి అభ్యంతరాలు లేనిచో నా క్లయింటు పూర్తి పైకం చెల్లించి రిజిస్ట్రార్ విక్రయ దస్తావేజు చేయించుకొన గలరు.

షెడ్యూలు స్థిరాస్తి : -

ఎ-షెడ్యూలు స్థిరాస్తి :- ఎన్టీఆర్ జిల్లా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, పటమట రీ-సర్వే నెం. 192/5, 6 ర్లు దాఖలా చ॥గ॥ 741-23 స్థిరాస్థి నివేశన స్థలం హద్దులు :
తూర్పు : కార్పొరేషన్ రోడ్డు (అ. 83-0లు) పడమర : గాజుల సుందరరావు (అ. 83-0లు) దక్షిణం : చిట్టిబొమ్మ కోటేశ్వరరావు వగైరాల ఆస్థి (అ. 86-3 అం.లు), ఉత్తరం : కొల్లి శ్రీనివాస్, రమేష్ గారల ఆస్థి (అ. 74-6 అం.లు)

యీ హద్దుల మధ్యస్థమైన చ॥గ॥ 741.23లు లేక చ.మీ. 619.764 ర్లు స్థిరాస్తి నివేశన స్థలములో అనిర్ధిష్టపు జాయింటు హక్కునకు రాగల చ॥గ॥ 43లు లేక చ.మీ. 38-53 ర్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ

బి- షెడ్యూలు :-

సదరు ఏ-షెడ్యూలు దాఖలా మొత్తము స్థలములో నిర్మించబడిన శ్రీ చరిత నిలయం అను పేరుగల అపార్ట్‌మెంట్ నందలి సి-బ్లాకు, ఫోర్త్ ఫ్లోరులో ఫ్లాట్ నెం. 501సి, అసెస్‌మెంట్ నెం. 1073192224, డోర్ నెం. 74-12-99 ర్లు దాఖలా ఫ్లాట్ హద్దులు
తూర్పు : ఓపెన్ టు స్కై దక్షిణం : ఓపెన్ టు స్కై
పడమర : కామన్ కారిడార్ ఉత్తరం : బాల్కనీ

మందడపు శ్రీనివాసరావు,
న్యాయవాది,
ఇంటి నెం. 15-9-665/2/102/ఏ/1,
లెజెండ్ ఎన్‌క్లేవ్, కవిరాజ్‌నగర్,
ఖమ్మం. సెల్ : 98490 57248

మొదటిపేజీ తరువాయి

3 నుంచి భవానీ దీక్షల విరమణ

ఉంచగా ఈ ఏడాది 20 లక్షల లడ్డు ప్రసాదాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నామని, గిరి ప్రదక్షి చేసే భవానీల కోసం కొండ చుట్టూ 15 వైద్య శిబిరాలు, మంచినీరు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ ఏడాది భవానీల దీక్షల విరమణ కోసం రూ.3 కోట్లు బడ్జెట్ కేటాయించామన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, చింతా సింహాచలం, చింకా శ్రీనివాసులు, నంబూరి రవి, దేవిశెట్టి బాలకష్ణ, బచ్చు మాధవీ కృష్ణ, తొత్తడి వేదకుమారి, అనుమోలు ఉదయలక్ష్మి, కొలుకులూరి రామసీత, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

శాఖతో పాటు రెవిన్యూ శాఖ, పోలీసు అధికారులు టాస్క్ ఫోర్సు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారు. కొన్నిచోట్ల దుకాణాలతో పాటు వ్యాపారుల గృహాలలో సోదాలు నిర్వహించారు. విత్తనాల ప్యాకెట్లను క్షుణ్ణంగా పరిశీలన చేపట్టారు. బ్యాచ్ నంబర్లు, తయారీ తేదీలు, బార్‌కోడ్‌లు నిశితంగా పరిశీలన చేశారు. వీటితో పాటు కొనుగోలు చేసిన బిల్లులు కూడా పరిశీలన చేపట్టారు. విత్తనాలు కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, చిరునామా, విత్తనాలు విక్రయించిన తేదీలు, కంపెనీ పేరు, పరిమాణం, కొనుగోలుదారు సంతకం, విక్రయదారు సంతకం, విత్తన సంచులపై ఉన్న లాట్ నంబర్లు పొందుపర్చాలి. కానీ నకిలీ వ్యాపారులు వీటిని సక్రమంగా పాటించడం లేదు. ఈ నేపథ్యంలో నిబంధనలు పాటించని వారిపై 70 వరకు కేసులు నమోదు చేశారు. ఈ శాంపిల్స్‌ను నిగ్గు తేల్చేందుకు పరీక్షల నిమిత్తం తాడేపల్లిలోని రీజినల్ కోడింగ్ సెంటర్‌కు పంపారు. అక్కడ నుంచి వాటిని అత్యంత రహస్యంగా వివిధ ల్యాబ్‌లకు తరలించి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 70 కేసుల్లో దాదాపు 19 కేసుల్లో నకిలీ విక్రయాలకు పాల్పడినట్లు పరీక్షల్లో తేల్చారు. దీంతో 4 నకిలీ పెస్టిసైడ్స్ కేసుల్లోను, 8 నకిలీ ఫర్టిలైజర్స్ కేసుల్లోను, మరో 7 నకిలీ విత్తనాల కేసులకు సంబంధించి అక్రమాలకు పాల్పడ్డారని నిర్ధారణ కావడంతో వీరి లైసెన్స్‌లు రద్దు చేశారు.

మాతా, శిశుమరణాల నివారణకు సమన్వయంతో పని చేయాలి

ఇన్‌ఛార్జి జెసి స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లాలో మాతా, శిశు మరణాల నివారణకు వైద్య, ఆరోగ్యం, స్త్రీశిశు సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మాతా, శిశు మరణాల సమీక్ష, నివారణకు అనుసరించాల్సిన ప్రణాళికపై బుధవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసినితో కలిసి ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో చోటుచేసుకున్న నాలుగు శిశు మరణాలు, నవంబర్‌లో చోటుచేసుకున్న రెండు మాతా మరణాలకు కారణాలు, మరణాలు పునరావతం కాకుండా చేపట్టవలసిన చర్యలపై దినకర్ చర్చించారు. జిల్లాలో హైరిస్క్ గర్భదారణ గుర్తించిన మహిళల ఆరోగ్య స్థితిపై ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు నిరంతర పర్యవేక్షణ పాటించి, ఆసుపత్రిలో సురక్షితంగా ప్రసవించి తల్లీ, బిడ్డ క్షేమంగా తిరిగి ఇంటికి వెళ్లేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా రక్తహీనత కారణంగా గర్భిణులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం సక్రమంగా తీసుకునేలా ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డీఐవో డా. అమృత, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఇందుమతి, డా. పద్మావతి, ఎఫ్‌వోజీఎస్‌ఐ ప్రతినిధి డా. ప్రభావతి, డా. హిమబిందు పాల్గొన్నారు.

స్మృతివనం పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఓటు నమోదు మరో అవకాశం

విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశం నిర్వహించారు. ఇవిఎంలపై అవగాహన కార్యక్రమం విస్తతంగా చేపట్టాలని, కార్యక్రమం జరిగే ముందు రోజే ప్రజలకు సమాచారం అందించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ ఓటర్ నమోదు ప్రక్రియను 17 జనవరి 2024 వరకు పొడిగించినందున, ఆఖరి జాబితా పబ్లికేషన్ 22 జనవరి 2024 వరకు ఉన్నందున కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు మరొక అవకాశం ఉందన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

విజయవాడ స్వరాజ్య మైదానంలో జరుగుతున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనుల కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 31 కల్లా ఫుట్‌పాత్ పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే ఇతర పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలనా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ఎల్ ప్రసాద్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే ఉద్యమం ఉధృతం

● యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెవి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగులకు బకాయిలు తక్షణమే చెల్లించాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెవి ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించాలని, పి.ఎఫ్, ఎపిజిఎల్ఐ, పీఆర్సీ - డి.ఎ. బకాయిలు సరెండర్ లీవులు తదితర బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9గంటల వరకు బందరు ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్‌లో మచిలీపట్నం నగరశాఖ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని ప్రారంభించి, ప్రారంభోపన్యాసం చేసిన రాష్ట్ర కార్యదర్శి కెవి ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే "ప్రతినెలా ఒకటవ తేదీన జీతం, మెరుగైన పిఆర్సి, సకాలంలో డిఏలు, ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూరిత వాతావరణం ఇవీ 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పిన మాట. కాని, ఈ మాటలకు భిన్నంగా మెరుగైన పిఆర్సి, సకాలంలో డిఏలు ఇవ్వకపోగా కనీసం ఒకటో తేదీన జీతం కూడా ఇవ్వడం లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్సి బకాయిలతో బాటు అన్ని రకాల ఆర్థికపరమైన బకాయిలు చెల్లింపులు చేయాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బందరు నగరశాఖ, గూడూరు మండల శాఖల ప్రధాన కార్యదర్శులు ఆర్.వెంకటేశ్వ రరావు, ఓ.వి.నాగేంద్రరావు, కె.వి.ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : ఉయ్యూరు లో నాగళ్లరాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఉపాధ్యాయులు నాలుగు గంటలపాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యూరు, కంకిపాడు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, పామర్రు, పెనమలూరు, మొవ్వ మండలాల ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమానికి హాజరుకాగా పీవీరమణ, జీవీఎస్ రావు, సీహెచ్ శంకర్, ఎంవి వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : యుటిఎఫ్ ఆధ్వర్యంలో అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి శివరామకృష్ణ, జివేంద్రరావు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి శ్రీధర్ స్వామి, నాగాయలంక మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు టి శ్రీను బాబు, బి సాంబశివరావు, చల్లపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు నాంచారయ్య, కే రవీంద్ర ఏ సంధ్యారాణి శాంతకుమారి సింహాద్రి శ్రీనివాసరావు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడరూరల్:** జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా అందడంలేదని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకరరావు పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు యూటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కృష్ణాజిల్లా కార్యదర్శి వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సాయంత్రం రెవెన్యూ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీద వరప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతినెల 1వ తేదీన జీతం చెల్లించాలని, పిఎఫ్ సదుపాయాన్ని కల్పించాలని, ఇంకా అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో...

అవనిగడ్డలో...

గుడివాడలో...

ఉయ్యూరులో...

పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నో ఏళ్లుగా గన్నవరం పంచాయితీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న వద్దాది మలపరాజు (60) అనారోగ్యంతో గత కొంతకాలంగా ఇబ్బంది పడుతూ బుధవారం మతి చెందాడు. ఆయనకు పంచాయితీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, కార్యదర్శి అనీల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ లు దుర్గాప్రసాద్, రత్నాకర్ మరియు సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ :విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ వారిలో పోరాట స్ఫూర్తిని పెంపొందించేందుకు మానవత ఆధ్వర్యంలో ప్రతిభాపురస్కారాలను అందిస్తున్నామని రాష్ట్ర కన్వీనర్ మరుబోయిన కోటేశ్వరరావు అన్నారు.బాపులపాడు మండలం రేమల్లె, మల్లవల్లి గ్రామాలలోని హైస్కూళ్లలో హెచ్ఎంల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 6 నుండి 9వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయస్థానాలు పొందిన విద్యార్థులకు బుధవారం మానవత సేవ సంస్థ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. గత సంవత్సరం జరిగిన ఫైనల్ పరీక్షల్లో 6 నుండి 10వ తరగతి వరకు ప్రథమస్థానం పొందిన వారికి వెయ్యిరూపాయల నగదు, ద్వితీయస్థానం పొందిన వారికి ఐదువందల నగదు,తో పాటు ప్రశం సాపత్రం, జ్ఞాపికలను అందజేశారు. తదనంతరం విద్యార్థులకు కెరీర్‌గైడెన్స్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రేమల్లె హెచ్ఎం లాభర్వోల్, మల్లవల్లి హెచ్ఎం కె. కష్ణమోహన్, కార్యదర్శి కళ్లేపల్లి నారాయణరావు, వడ్డి రాజేశ్వరరావు, డైరెక్టర్ చెక్క సుబ్బారావు, తదితరులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపితోనే బిసిలకు న్యాయం : కొడాలి

ప్రజాశక్తి - గుడివాడ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. బుధవారం

స్థానిక జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద బీసీ సంఘం ప్రతిభ వార్షికోత్సవ వేడుకలు నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, మహిళా విభాగ అధ్యక్షురాలు యశోద యామిని దేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లి మల్లేశ్వరరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని బిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ భవన్ నిర్మాణ నిర్మాణానికి 2000 గజాల స్థలం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ మారేష్, సంఘ రాష్ట్రం వర్కింగ్ అధ్యక్షులు మహేందర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, నాయకులు షేక్ సయ్యద్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శీను, పాల్గొన్నారు.

చెరకు పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-పమిడిముక్కల : చెరకు ఎకరానికి 43 టన్నులు దిగుబడి రావడానికి పంట కోత ప్రయోగం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం గ్రామంలో పంట కోత ప్రయోగం సొంటి లక్ష్మణరావు అనే రైతు చెరుకు పొలంలో చేశారు. వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి, రవితేజ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, పమిడిముక్కల మాజీ ఎంపిపి సొంటి వెంకటేశ్వరరావు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం స్థానిక పడమర వీధిలోని 75వ బూతు నందు బుధవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.మండల పార్టీ అధ్యక్షులు మోర్ల. రాంబాబు, కృష్ణా జిల్లా తెలుగు ఉపాధ్యక్షుడు కృష్ణర్ ఇంచార్జ్ మోర్ల శివ, యూనిట్ ఇంచార్జ్ పటాన్ జిలాని, పట్టణ అధ్యక్షులు షేక్ నబి పాల్గొన్నారు.

'గీతాంజలి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ : క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికోల్లాసంతో పాటు ఏకాగ్రత, క్రీడాస్ఫూర్తి పెరుగుతాయని విద్యార్థులు తప్పనిసరిగా క్రీడాపోటీల్లో పాల్గొనాలని ఎస్సై ఏడీఎల్ జనార్దన్ సూచించారు. హనుమాన్జంక్షన్లోని గీతాంజలి ఉన్నతపాఠశాల చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా కరస్పాండెంట్ వీడీఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు రాజస్థాన్లో జనవరి 3వతేదీ నుండి జరిగే జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ప్రబోధచంద్, రేజరుమువంశీ, వెంకటేశ్వరరావులు అర్హత సాధించారని కోచ్ వద్దే అంజిబాబు వివరించారు. స్టైల్ మార్షల్ ఆర్ట్స్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి అంజిబాబు, సిన్సిపాల్ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ ఉయ్యూరు, ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వెలగపూడి కోటేశ్వరరావు జ్ఞాపకార్థం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పోటీలకు ముఖ్య అతిథిగా సుధీర్ టింబర్డిపో అధినేత, లయన్స్ క్లబ్ జిల్లా ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావు ముఖ్య అతిగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ఉయ్యూరు పరిసర మండలాల 22 పాఠశాలల నుంచి 10వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతి భకనపరచి విజేతలుగా నిలిచారు. లయన్స్ క్లబ్ సభ్యుడు దినవహి ప్రసాద్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి, అధ్యాపకులు పాల్గొని విజేతలకు ప్రథమ బహుమతిగా క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ. 6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4,500, తతీయ బహుమతిగా రూ. 3వేలు నగదు అందజేశారు.

బాలకోటయ్య సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నవ చైతన్య కళా సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలకోటయ్య సామాజిక సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. అవనిగడ్డ రెండో వార్డులోని సమస్త కార్యాలయం వద్ద తొమ్మిదో వార్షికోత్సవం బాలకోటయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. అనంతరం 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ పాల్గొన్నారు.

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పీఆర్వోగా ఆంజనేయులు నియామకం

ప్రజాశక్తి ఉయ్యూరు : ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీఆర్వోగా ఉయ్యూరుకు చెందిన వెం ట్రప్రగడ వీరాంజనేయులు నియమితులయ్యారు. ఆర్యవైశ్య సంఘ కార్యక్రమాల్లో పాల్గొని సేవలందిస్తున్న ఆంజనేయులును పీఆర్వోగా నియమిస్తూ మహాసభ గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరి రామకృష్ణ నియామకపత్రం అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు తదితరులు ఆంజనేయులుకు అభినందనలు తెలియజేశారు.

యువకులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు యువకుల్లో క్రీడా సామర్థ్యం పెన్ పొందాల్సిన అవసరం ఉందని ఎంపీపీ అనగాని రవి అన్నారు. మండలంలోని సూరంపల్లి గ్రామంలో బుధవారం కబడ్డీ, వాలీబాల్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అలాగే ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గన్నవరం, చిన్న అవుటపల్లి జట్లు విజయం సాధించాయని నిర్వాహకులు నాగరాజు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్లను మండల స్థాయి పోటీలకు పంపుతామన్నారు. క్రీడాకారుల్లో శక్తి సామర్థ్యాలను బయటకు తీసేందుకు ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు** : ఉంగుటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కబడ్డీ కోకో షటిల్ బ్యాట్మెంటన్ క్రికెట్ ఆటలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో శేషగిరిరావు పర్యవేక్షణ చేశారు. వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : రెండవ రోజు వాలీబాల్ ఆటను 17 గ్రామ సచివాలయాల్లో ప్రారంభించారు. స్థానిక ఎఎంఎం హైస్కూలులో జరిగిన వాలీబాల్ ఆటలపోటీలకు వై.యస్.ఆర్. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశి భూషణ్ , ఎంపీపీ కొడాలి సురేష్ , మండల పరిషత్ ఎంపీడీవో దారపు శ్రీనివాస్, మండల తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎ.ఎన్.ఎం. హైస్కూలు ప్రధానోపాధ్యా యులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -మొవ్వ** : మొవ్వ మండలంలోని పలు సచివాలయాలలోని పాఠశాలల క్రీడా ప్రాంగణాలలో ఆటలపోటీలు బుధవారం నుంచి ప్రారంభమైయ్యాయి. మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో పిడి అప్పిగట్ల రామారావు ఆధ్వర్యంలో కబడ్డీ, బ్యాడ్మిటన్ పోటీలు నిర్వహించారు. మొవ్వ-1, మొవ్వ-2 సచివాలయాలలో నమోదైన క్రీడాకారులు, చినముత్తేవి నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీలలో పాల్గొని ఆడారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో జిల్లా ప్రజా పరిషత్ సౌజన్యంతో విద్యాశాఖ అందిస్తున్న స్ఫూర్తి మెటీరియల్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని అందరూ ఉత్తీర్ణులు కావాలని గుడివాడ డివిజన్ విద్యాశాఖ అధికారిణి పద్మారాణి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గాంధీ మున్సిపల్ హై స్కూల్లో స్ఫూర్తి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు అల్లం రామ్మోహనరావు మాట్లాడుతూ విద్యారంగ సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పాఠశాలలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ విస్తరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మాణ సామాగ్రి తయారీసంస్థ అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార విస్తరణ ప్రణాళిక దిశగా అడుగులు వేస్తున్నట్లు సంస్థ సిఇఒ ఎస్.ప్రసాద్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ యుపీవీసీ డోర్స్, విండోస్ బ్రాండ్, ఓకోటెక్‌తో వ్యూహాత్మకమంగా ఆగ్నేయాసియా మార్కెట్‌లోకి ప్రవేశించినట్లు తెలిపారు. ఉత్తర భారత మార్కెట్‌తో పాటు అన్ని విధాలుగా విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రపంచ స్థాయిలో యుపీవీసీ తలుపులు, కిటికీల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాపార మార్కెట్‌ను విస్తరిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జావా బైక్ రైడింగ్ వినూత్న కార్యక్రమం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : జావా మోటార్ బైక్ సంస్థ కీప్ రైడింగ్ పేరుతో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ కుమార్ .ఎన్. ఒక ప్రకటనలో తెలిపారు. శీతాకాలం కొనసాగుతుండగా బైకర్లందరికీ రైడ్ కోసం సరికొతగా కీప్ రైడింగ్ పేరుతో అందమైన ప్రాంతం అన్వేషణ కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. జాయా యోజ్జీ మోటార్ సైకిల్స్ ఎప్పటికపుడు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటుందని తెలిపారు. అలాగే నెల 31వ తేదీలోపు జావా ద్విచక్ర వాహనం కోనుగోలు చేసిన వారికి మొదటి నెల ఇంధనం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈవేరియంట్‌లను బుక్ చేసి డెలివరీ కస్టమర్లకు కూడా కీప్ రైడింగ్ అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు.

టెన్నిస్ పోటీలో ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : తాను చదువుకున్న కళాశాల అయినా ఆంధ్ర లయోల కళాశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని కష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.జ్ఞాన మణి అన్నారు. కష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల క్రితం టెన్నిస్ టోర్నీ లయోల కళాశాలలోనే నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ వర్సిటీల నుండి వచ్చిన క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వర్శిటీ అందరి తరపున ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ డా.పి.వీర బ్రహ్మచారి టోర్నీ నిర్వహణ ఏర్పాట్లు స్వయంగా తానే దగ్గర ఉండి పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. ఆ సమస్య ఉన్న తన దష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. వర్శిటీ రిజిస్ట్రార్ డా.పి.వీర బ్రహ్మచారి మాట్లాడుతూ వర్శిటీ సిబ్బందితో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించడంతో టోర్నీ నిర్వహణ సులువైందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వర్శిటీ మాజీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.ఎన్.శ్రీనివాసరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో కష్ణా విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.జె.నవీన లావణ్య లత, ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాథర్ కిషోర్, కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు 20 మ్యాచ్లు జరిగాయి. గురువారం 24 మ్యాచ్లను నిర్వహించనున్నట్లు నవీన లావణ్య లత తెలిపారు.

టో ర్నీ ప్రారంభిస్తున్న మణి, బ్రహ్మచారి, తదితరులు

నోరూరిస్తున్న 'చెర్రీస్'

- ఆర్డర్లపై కోరుకున్న విధంగా కేకులు అందచేత
- డ్రైఫ్రూట్స్ స్వీట్లు ప్రత్యేకత - ఆకర్షణీయంగా గిఫ్ట్ బాక్సులతో స్వీట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మరికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. న్యూ ఇయర్ వేడుకలంటే అందరూ స్వీట్లు .. కేకులనుపంచుతూ నిర్వహిస్తారు. మరికొంత మంది కొత్త సంవత్సరంలో కేక్ కట్‌చేస్తూ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అయితే నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా నగర వాసులకు రుచికరమైనస్వీట్లు, కేకులను అందించేందుకు 'చెర్రీస్' సంస్థ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. రుచికరమైన కేకులతో పాటు ఎవరైనా ముందుగా ఆర్డర్ ఇస్తే తమకు నచ్చిన విధంగా వారు కోరుకున్న విధంగా కేకులను తయారుచేసి ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెర్రీస్ స్వీట్స్ అధినేతలు తుమ్మల రజనీకాంత్ తెలిపారు.

స్వీట్లలో రకాలు...

చెర్రీస్ స్వీట్స్ అంటే నగర వాసులకు పరిచయం అక్కరలేదు. ప్రతి పండుగ, శుభ కార్యాలకు తప్పకుండా చెర్రీస్ స్వీట్ ప్రతి ఇంట్లో ఉండాల్సిందే. నూతన సంవత్సరం, పండుగల సందర్భంగా ఎన్నో రకాలైన స్వీట్లను పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. సాధారణ స్వీట్లతో పాటు డ్రైఫ్రూట్స్ స్వీట్లు కూడా ప్రత్యేకంగా తయారుచేయించి ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఎక్కువ మంది డ్రైఫ్రూట్స్ పట్ల మక్కువ చూపున్నారని అటువంటి వారి కోసం ఆర్డర్‌పై కూడా తయారు చేసి ఇస్తున్నామని తెలిపారు. లడ్డూ, కోవా స్వీట్లతో పాటు నేతి స్వీట్లు, కాజు, బాదం, పిస్తా స్వీట్లు, చెర్రీస్ ప్రత్యేకత అన్నారు. బెంగాలీ స్వీట్లు, మిల్క్ ఉత్పత్తులు కూడా లభ్యమవుతున్నాయని తెలిపారు.

కేకుల ప్రత్యేకత .....

చెర్రీస్ కేకులకు పెట్టింది పేరు. న్యూఇయర్ వచ్చిందంటే ఎక్కువ మంది తమ చెర్రీస్‌లోనే ముందస్తు ఆర్డర్ ఇస్తుంటారని తెలపారు. పుట్టిన రోజులకు, వివిధ శుభ కార్యాలకు అన్ని విధాలుగా వారికి ఇష్టమైన విధంగా కేకులను ఆర్డర్‌లపై చేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. హాట్ మిక్స్‌లో బూందీ, చెకోడి, జంతికలు, వివిధ రకాలైన హాట్ ఐటెమ్స్ కూడా ఉంటాయని తెలిపారు.

ప్రత్యేకంగా గిఫ్ట బాక్సు....

నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపేలా ప్రత్యేకంగా గిఫ్ట బాక్సులలో రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. పావుకేజీ, అరకేజీ, కేజీ వివిధ రకాలలో వారు కోరుకున్న విధంగా ప్యాక్ చేసి అందిస్తున్నామని తాము అందించే గిఫ్ట ప్యాక్ పట్ల ఎక్కువ మంది మక్కువ చూపుతుంటారని తెలిపారు. చెర్రీస్ స్వీట్లు నగరంలో మూడు చోట్లఎక్స్‌క్లూజివ్‌గా స్వీట్ అవుట్‌లెట్ల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ పబ్లిక్‌స్కూల్ ఎదుట, ఎం.జి.రోడ్డు ధనేకుల కళ్యాణమండపం వద్ద, భారతీనగర్‌లోని ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్ల ద్వారా సీట్లు, కేకులు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో మరిన్నిచోట్ల అవుట్‌లెట్లను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ అందుబాటులో సేవలు అందించే విధంగా చూస్తున్నామని తెలిపారు.

పదో తరగతి మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక ఆర్థిక సహాయంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి చాట్ల రాబర్ట్, వైసిపి నాయకులు రామినేని వీరస్వామి నాయుడు, రెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఈ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు, పేదలైన విద్యార్థులను ఉన్నత స్థాయికి వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గొప్ప కార్యక్రమాలను చేస్తున్నారని, ఈ సంవత్సరం పదో తరగతి ఉత్తీర్ణత పెంచేందుకు ఉమ్మడి కష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ఆర్థిక సహాయంతో ఈ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

తోపుడు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : సమాజ సేవను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని పనిచేయాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం పర్యటన సమయంలో పలువురు పేదలు తమ కుటుంబ పోషణ నిమిత్తం దారి చూపవలసిందిగా ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఆయన బుధవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో 16 మంది వీధి వ్యాపారులకు వైసీపీ కార్పొరేటర్లతో కలిసి తోపుడు బండ్లను అందజేశారు. అనంతరం గిరిపురానికి చెందిన 14 కుటుంబాలకు గతంలో ఆమోదింపబడిన రెగ్యులరైజ్డ్ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో(సెంట్రల్) శ్రీనివాస్ వెన్నెల, కార్పొరేటర్లు ఉద్దంటి సునీత సురేష్, కుక్కల అనిత రమేష్, శర్వాణి మూర్తి, ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, నాయకులు యరగొర్ల శ్రీరాములు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అరెస్టుల పర్వం

తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు చేస్తున్న నిరసన ఉధృతంగా కొనసాగుతోంది. బుధవారం విజయవాడ నగరంలో అరెస్టుల పర్వం సాగింది. బలవంతంగా అరెస్టులు చేసి వ్యాన్లలో కుక్కారు. టెంట్లు కూల్చి బీభత్సం సృష్టించారు.

అంగన్వాడీలను బలవంతంగా అరెస్టు చేస్తూ...

మద్దతిచ్చిన వారిని సైతం అరెస్టు చేస్తూ...

సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న బాబూరావు

టెంట్లు కూల్చివేసిన దృశ్యం

7వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - విజయవాడ : సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు న్యాయమయినవని, అవి పరిష్కారమయ్యేంత వరకు రాజీలేకుండా పోరాడాలని సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు పిలుపునిచ్చారు. రెగ్యులర్, హెచ్‌ఆర్‌పాలసీ అమలు, ఉద్యోగ భద్రత కోసం స్థానిక ధర్నా చౌక్‌లో సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 7వ రోజుకు చేరింది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు నిస్తుందన్నారు. ఉద్యోగ, కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా వారి జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని దుయ్య బట్టారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.